https://epaper.sakshi.com/c/43015012

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**YUVA MAHOSTHAVAM**

Date: **7-02-2020**

- **Yuva Mahosthavam -2k20 was held in SRR & CVR GDC college(A) Vijayawada.**
- **Resource person**: Head of the department's, Telugu, GDC, Chodavaram.
- **Chief Patron**: Dr.V.Joshi.
- **Events**: poetry writing, singing, dancing and Mr and Misses of the event . The winners were given First, Second and Third prizes..

On this occasion more than 3000 students from Krishna and Guntur Districts participated in yuvamahotsavam. The Principal Dr.V.JOSHI garu spoke about the importance of Yuva mahosthavam. Many events were conducted like poetry writing, singing, dancing and Mr and Misses of the event . The winners were given First, Second and Third prizes. The HOD's and lecturers monitored the entire event.

## About the College

SRR College was founded by the zamindar of Nuzvidu Sir Raja Rangayyapparao in the year 1937. The college was started under a thatched roof in Governorpeta.
But when the great philanthropist Sri Chunduru Venkata Reddy joined the management in 1945, the college became SRR & CVR College, and in 1958 it became SRR & CVR Government College, when the government took over the administration.

The college has to its credit great personalities such as Kalaprapoorna Sri Viswanatha Satyanarayana, Jatavallabhula Purushottam, Jonnalagadda Satyanarayana, Anne Radhakrishna, Andavili Satyanarayana etc., serving it as members of staff. The alumni list includes great politicians
Dr. Nandamuri Taraka Ramarao, P.S. Ramamohana Rao, V. Rama Rao, Chanumolu Venkata Rao, Paladagu Venkata Rao etc., on one hand and writers like Sri Veturi Sundaramamurthy, next Sri Peddibhatlla Subharammaya, artists like Jandhyala, Sri Kota Srinivasa Rao, Pemmaraju, Surya Rao, Ayyagari Shyam Sundar etc., on the other hand. There were so many other worthy students who became good scientists, Doctors, Lawyers, Sports Persons, Businessmen, Teachers, Administrators etc.,



## About the Programme

Yuva Mahothsavam 2k20 is One day State level Competition Organised by SRR College Cultural Club on 7-02-2020.
This programme provides a platform for young Students to develop knowledge and skill levels. The main aim of this programme is to encourge the Youngsters towards Young Stars.

## Programme Instructions

* Registration starts at 8.00 am, and closes at 10:00 am
* Registration fee per Event Rs 25/-
* Only 4 events for each participants.
* Certificates will be Provided to all the participants
* Prizes will be given for First & second Place holders
* All UG & PG Students can Participate
* Lunch is arranged to all participants
* Students have to produce their Student ID Proof & a letter from the Prinicipal of their respective college for registration.
* Registration : interested Students have to register their name on or before 07-02-2020, validictory function starts from 4.00 pm.
* Kindly Co-operate with our college cultural club.
* No TA, DA & Accommodation

## Literary Events

*Essay Writing*

* Topic will be given before one hour
* Duration is one hour
* Language: Telugu & English

*Mock Parliament*

* Topic will be given before one hour
* Duration is 5 minutes
* Language: Telugu , English , Hindi

*General Quiz*

* 2 Teams are allowed from each college with 3 Members
* General Knowledge & CurrentAffairs.

*Drawing*

* 2 Members from each College.
* Only Charts will be Provided.
* Topic: Jai Javan Jai Kissan , Swatch Bharath

*Poetry Writing - Telugu*

* Topic : will be given before One Hour
* Duration is one hour
* 5 Members are allowed from each College

# ఎస్ఆర్ఆర్‌లో ఘనంగా యువ మహోత్సవం 2కె20

**గుణదల,ఫిబ్రవరి7(ప్రభ న్యూస్)** : ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యువమహోత్సవం2కె20 ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిబాపాటవాల ప్రదర్శనకు వేదిక కల్పించడమే ఉత్సవ లక్ష్యమన్నారు.ఈ మహోత్సవంలో కృష్ణా,గుంటూరు జిల్లాలకు చెందిన 25కళాశాలల నుండి 300మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తెలుగులో పి.గణేష్, ఎం.శారద, ఇంగ్లీషులో యోగశ్రీ,సుకన్యాక్షి వరుసగా ప్రదమ, ద్వితీయ బహుమతులు సాధించారు.

మాక్ పార్లమెంటులో పవన్, దేవిప్రియ విజేతలుగా నిలిచారు.క్విజ్ లో అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల, ఏలూరు సి ఆర్ రెడ్డి కళాశాలలు విజయం సాదించాయి.మిస్ 2020 గా శ్వేత, జాహ్నవిలు ఎంపికయ్యారు.మిస్టర్ 2020గా పవన్‌తేజలు ఎంపికయ్యారు.సమాపన సభలో కళాబందు గోళ్ళనారాయణరావు, ప్రసంగ ప్రజ్ఞానిధి డాక్టర్ గుమ్మడి సాంబశివరావులు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ మోహనరావు, డాక్టర్ శేషుకుమార్,డాక్టర్ దేవానంద్ కుమార్ తదితర అద్యాపకులు పర్యవేక్షించగా అద్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# 7న రాష్ట్ర స్థాయి 'యువ మహోత్సవం-2కె20'

**మాచవరం, న్యూస్‌టుడే :** నగరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 7న రాష్ట్ర స్థాయి 'యువ మహోత్సవం-2కె20' నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. యువ మహోత్సవంలో వ్యాసరచన, మాక్ పార్లమెంటు, సాధారణ ప్రహేళిక, చిత్రలేఖనం, తెలుగు కవితల పోటీలతో పాటు శాస్త్రీయ నృత్యం, బృందగానం, జానపద/పాశ్చాత్య నృత్యం, మిస్టర్ అండ్ మిస్ 2కె20 అంశాల్లో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లోని డిగ్రీ, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆసక్తి గలవారు ఈ నెల 5 లోగా చరవాణి ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. చరవాణి 94400 64705, 93815 68155 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అనంతరం 'యువ మహోత్సవం-2కె20' పత్రికను కళాశాలలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



**గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తదితరులు**

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**INTERNATIONAL YOUTH DAY**

Date: **12-08-2021**

- **International Youth day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Principal Dr.Illa Ravi, HOD's of all departments and respected Lecturers .
- **Chief Patron**: Dr.Dileep.
- **Events**: students participated in writeup may got certificates and Ajay b.a second year student got first prize and Srivani Bsc may got second prize and poetry so on.

On this occasion, Principal Dr.Illa Ravi garlanded the Swami Vivekananda Photo. Dr. Dileep, English professor of Krishna University, was the Chief Guest and he encourages students to take inspiration from life of Swami Vivekananda and his speeches. Various cultural programs were organized by college and students of various colleges of Vijayawada participated actively. Prizes and Certificates were given to winners.

## ఎస్ఆర్ఆర్‌లో ఘనంగా యువజనోత్సవం

**వివేకానందుడి చిత్రపటం వద్ద ప్రిన్సిపాల్ రవి. తదితరుల నివాళి**



వివేకానందుడికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ రవి తదితరులు

గుణదల, జనవరి 12(ప్రభ న్యూస్) : భారతీయ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మంగళవారం ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళా రవి అధ్యక్షత నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భగా కళాశాల ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుని ఆలోచనలను, భావజాలాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి యువతీయువకులైన విద్యార్థులందరూ వారి సందేశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణా విశ్వవిద్యాలయ ఆంగ్ల శాఖాధ్యక్షులు ఆచార్య దిలీప్ మాట్లాడుతూ భారతదేశం ఎంతో ప్రాచీనమైన చరిత్రకూ, సంస్కృతికీ ఆలవాలమైనదనీ, కానీ ఆధునిక కాలంలో బ్రిటీషు వారి పాలనలో దాస్యం అనుభవించ వలసి వచ్చిందని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో భారతీయ మత, సంస్కృతులను ఆధునిక కాలానికీ, అవసరాలకూ తగట్టు ఉన్నతీకరించ వల్సిన అవసరం ఏర్పడిందనీ, ఈ కర్తవ్యాన్ని వివేకానందకు గుర్తించి నెరవేర్చాడనీ, ఆయన కృషి నేటికీ కొనసాగించవల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా తెలుగువిభాగం నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలు పుస్తక బహుమతులు అందజేశారు. వక్తృత్వంలో అజయ్ బి.ఏ ద్వితీయ సంవత్సరం (ఎస్ ఎస్ ఆర్) ప్రథమస్థానం సాధించగా శ్రీవాణి బిఎస్సీ ద్వితీయ సంవత్సరం (కెబియన్) కి చెందిన అనిల్ బిఎస్సీ ద్వితీయ సంవత్సరం ఎస్ ఆర్ ఆర్) ద్వితీయ స్థానం . బిందుశ్రీ బికాం ద్వితీయ సంవత్సరం సప్తగిరి) , పవన్ బిఎస్సీ మూడవ సంవత్సరం (కెబియన్) తృతీయ స్థానం సాధించారని అలాగే వ్యాసరచన పోటీలో ఆనందవర్మ, బిఏ ద్వితీయ సంవత్సరం ఎస్ఎస్ ఆర్) , వైష్ణవి బిఎస్సీ ద్వితీయ సంవత్సరం (కెబియన్ ) అక్షిత బికాం మూడవ సంవత్సరం (సప్తగిరి ) వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమానికి తెలుగు విభాగ అధ్యక్షుడు కళాశాల సాంస్కృతిక సమన్వయకర్త డాక్టర్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Jashuva Jayanti**

Date: **1-01-2021**

- **New year celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: HOD's of all departments and respected Lecturers .
- **Chief Patron**: Principal Dr.Illa Ravi.
- **Events**: Senior students welcomed fresher's with their cultural participation in various live events like singing, dancing and poetry.

New Year Celebrations were celebrated on 1-01-2021 at SRR &CVR GDC(A),Principal Dr.I. Ravi in a grand note. On this occasion, new year cake was cut by our principal Dr.Illa Ravi and new calendar was relese. In charges of all departments and some of the lecturers are participated .




SRR & CVR GOVT. DEGREE COLLEGE

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**TELUGU LANGUAGE DAY**

Date: **29-8-2020**

- **Telugu language day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Principal Dr. Illa Ravi,HOD's of all departments and respected Lecturers .
- **Chief Patron**: Serrisetti Satyanarayana , professor in Telugu,.
- **Events**: poetry and write up students participated, apriciate ragava Ganesh in online.

Telugu language day was celebrated on 29-08-2020 at SRR & CVR GDC(A)College,VJA. On this occasion, the Principal Dr. Illa Ravi spoke on the importance of Telugu language and the contribution of Gidugu Venkata Ram Murthy towards Telugu language. The Chief guest was Serrisetti Satyanarayana garu, professor in Telugu, spoke on the history of Telugu Language and its importance. Poetry recitation and Poetry writing competitions were conducted and winners were awarded with certificates and prizes.

శ్రీ రాజా రంగయ్య అప్పారావు&చుండూరి వెంకట రెడ్డి
ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ),విజయవాడ.



# తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

ప్రపంచ ప్రసిద్ధ భాషా శాస్త్రవేత్త,సవరభాషావ్యాకర్త,
చరిత్రకారుడు,నిఘంటునిర్మాత,
వ్యావహారిక భాషోద్యమ నాయకులు

రావుబహద్దర్.శ్రీ. గిడుగు వేంకట రామమూర్తి గారి
జయంతి వేడుకలు



## ఆహ్వానము

అంతర్జాల సభ కార్యక్రమం

సభ అధ్యక్షులు
డాక్టర్. ఇళ్లా రవి గారు
కళాశాల ప్రధానాచార్యులు

ముఖ్యఅతిథి
డా. సిరిశెట్టి. సత్యనారాయణ
తెలుగుశాఖ అధ్యక్షులు,చోడవరం.

సమన్వయకర్తలు

డాక్టర్ .కె.ఆర్.జి. శేషుకుమార్
తెలుగు అధ్యాపకులు

డాక్టర్.మెండా. దేవానందకుమార్
తెలుగు అధ్యాపకులు

నామ.శ్రీకాంత్ ఎం.ఏ.,
తెలుగు అధ్యాపకులు

తేదీ:-29-08-2020
(శనివారము)

సమయము:-
ఉదయం 11:00 గంటలకు.

వేదిక :- అంతర్జాల వేదిక , గూగుల్ మీట్ సమావేశము

Meeting URL : https://meet.google.com/eih-jwdh-gzh

కళాశాల స్థాయి వక్తృత్వము మరియు పద్యపఠనం పోటీల విజేతల ప్రకటన

నిర్వహణ
తెలుగు విభాగము

డాక్టర్. ఇళ్లా రవి
కాలేజీ ప్రిన్సిపల్

# భాషోద్యమ పితా

**మాచవరం, న్యూస్‌టుడే :** స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఆన్‌లైన్ ద్వారా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి అని విశాఖ జిల్లా చోడవరం తెలుగు సహాయ ఆచార్యుడు డాక్టర్ సిరిశెట్టి సత్యనారాయణ కొనియాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్లా రవి అధ్యక్షత వహించారు. పద్యపఠనం, వక్తృత్వ పోటీల్లోని విజేతలను ప్రకటించారు. విద్యార్థి రాఘవ గణేష్ తదితరులను ఆన్‌లైన్‌లో అభినందించారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**VISHWANADHA JAYANTI**

Date: **10-9-2020**

- **Viswanadha jayanti celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Hod's of Telugu and Political scienc and respected Lecturers .
- **Chief Patron**: Principal Dr.Illa Ravi.

Vishwanadha jayanthi was held at SRR & CVR GDC(A), VJA College. On this occasion, the Principal Dr.Illa Ravi spokes on the importance of this occasion and commemorated the sacrifices of Vishwanadha Satya Narayana to society. Incharges of Telugu and Political science were present.



# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE
(AUTONOMOUS)
VIJAYAWADA, KRISHAN DIST., A.P
NAAC B+GRADE(CGPA:2.60)

**INTERNATIONAL INTERNET SATHAVADHANAM**

Date: **29-10-2020**

- **INTERNATIONAL INTERNET SATHAVADHANAM celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Dr.K.R.G Seshu Kumar, Dr.Venkateswarulu and respected Lecturers .
- **Chief Patron**: Medasani Mohan.

Dr.K.R.G. Seshu Kumar, Lecturer in Telugu of SRR & CVR GDC(A), VJA Participated in International Internet Sathavadhana program organized by Krishna Devaraya Sahiti Satsang Tana. This program was organized by Eminent Scholar Medasani Mohan where Dr. Venkateswarulu, Asst Professor was the convenor of Sathavadanam. And director of SRR & CVR spokes pros and cons of the internet. This program co-ordinated by Pc.Venkateswarllu as a SVR University.

# దత్త పదిలో పాల్గొన్న ఎస్ఆర్ఆర్ అధ్యాపకుడు

మధురానగర్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), కృష్ణ దేవరాయ సాహితీ సత్సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల శతావధాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన దత్తపదిలో ఎస్ఆర్ఆర్ అధ్యాపకుడు డాక్టర్ కేఆర్జీ శేషుకుమార్ పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత అవధాని మేడసాని మోహన్ నేతృత్వంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం ప్రాచ్య పరిశోధన సంస్థ సహాయ ఆచార్యులు డాక్టర్ పీసీ వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా వ్యవహరించారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**International Mother language Day Celabrations**

Date: **23-1-2022**

- **Mother Language days day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: K.L.C.Devi,Sri Latha and respected Lecturers .
- **Chief Patron**: Principal Dr.Bhgya Lakshmi and Purna Chandu.
- **Events**: singing and poetry.

At this outset, Our Principal Dr.K.Bhagya Lakshmi, spoke about the importance and sweetness of our mother tongue. Smt.K.L.C.Devi, HOD of English Department and Sri Latha, HOD of Telugu Department also shared their views on the importance of our Mother tongue (TELUGU LANGUAGE). The Special guest of this celebrations Dr. Purna chandu garu(Telugu language poet) spoke on this occasion.



# మాతృభాషను మించిన భాష మరొకటి ఉండదు

**భాషా పరిశోధకుడు**
**డాక్టర్ జీవీ పూర్ణచందు**

**మధురానగర్(విజయవాడ సెంట్రల్):** మాతృభాషలో పట్టు సాధించినప్పుడు మాత్రమే తక్కిన భాషలలో కూడా ప్రావీణ్యం పెంచుకోగలమని కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, కవి, భాషా పరిశోధకులు డాక్టర్ జీవీ పూర్ణచందు అన్నారు. మాతృభాషను మించిన భాష మరొకటి లేదని చెప్పారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాష పరిరక్షణలో యువత పాత్ర అంశంపై సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను సాంకేతికంగా వినియోగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ జీవీ పూర్ణచందు

తెలుగు, ఆంగ్లం, హిందీ, సంస్కృత విభాగాధిపతులు డాక్టర్ వై. శ్రీలత, కేఎల్‌సీ దేవి, ఎ. భానుప్రసాద్, డాక్టర్ యూవీ రమణమూర్తి మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథి డాక్టర్ జీవీ పూర్ణచందును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Thu, 24 February 2022
https://epaper.sakshi.com/c/66438146

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Fresher's Day Celabrations**

Date: **29-10-2020**

- **Fresher's day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: G. Vijay deep Garu,HOD of,Computers science,Dr. R.Kameswari Garu HOD of Physics, Rosland Garu and respected Lecturers .
- **Chief Patron**: Vice Principal Dr. Sailaja Garu.
- **Events**: Senior students welcomed fresher's with their cultural participation in various live events like singing, dancing and poetry.

Our college Vice principal Dr.Sailaja Garu presided over this Celebrations and emphasized about various UG courses and their prospectus.. She spoke about college history and its achievements which is the source of inspiration to students. The Heads of Departments and lecturers motivated and conveyed best wishes to the students in their Academics.




SSR&CVR GOVT DEGREE COLLEGE (A)
FRESHERS' PARTY
(MPCS)

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Hindi Diwas Celabrations**

Date: **14-09-2021**

- **Hindi Diwas was held on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Mohan Rao .
- **Chief Patron**: Dr.Bhanu Prasad.
- **Events**: Students participated in various events like writup, poetry and they are certified.

Mohan Rao, HOD of Hindi Department, Dr.Bhanu Prasad, Lecturer in Hindi and special guests chaired the dias and emphasised about the event. Some of the students also spoke about the importance of our national language. They recited Hindi poetry. The Participant students received certificates.




NEHRU YUVA KENDRA



INDEPENDENCE DAY CELEBRATIONS

INDEPENDENCE DAY (15/8/2021) was celebrated in SRR and CVR GDC(A), VJA with patriotic fervor. Few members of NCC students escorted our Principal madam to flag hoisting place. Our honorable principal Dr. K. Bagya Lakshmi madam hoisted the flag and gave the independence Day message to the gathering of students and lecturers. She motivated the students to strive for the welfare of our country. The HOD's and lectures conveyed their wishes and valuable messages to students.




DEGREE COLLEGE
COLLEGE
ఇంగ్లీషు మీడియంలో బోధన
రాష్ట్రంలో ప్రతి విద్యార్థిని ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చి దిద్దడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం.
అమ్మ భాష నుంచి అంతర్జాతీయ భాషకు అనుసంధానం

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**INTERNATIONAL MOTHER LANGUAGE DAY**

Date: **21-2-2022**

- **International Mother Language day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Dr.K.Bhagy Lakshmi,Dr.A. Bhanu Prasad, Dr.Y.Srilatha and respected Lecturers .
- **Chief Patron**: Purna Chandu .

INTERNATIONAL MOTHER LANGUAGE DAY

International mother language day 0n 21-2-2022 cellabrated in SRR& CVR college .In this day our honarable Principel Madam Dr.K.Bhagya Lakshmi Taught about importance of mother tounge speaking,value and respect our Monther tounge and respected dignateries(k.l.c devi garu and Latha garu) also share their view point of Our Mohter Tounge (TELUGU LANGUAGE). Special guest Dr. Purna chandu garu(Telugu language poet) speak about importance of our language.



# మాతృభాషలో ప్రావీణ్యం అవసరం

**మాచవరం, న్యూస్‌టుడే :** మాతృభాషలో ప్రావీణ్యం ఉన్నప్పుడే ఇతర భాషల్లోనూ పట్టు సాధించగలమని కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, కవి, భాషా పరిశోధకుడు డాక్టర్ జి.వి.పూర్ణచందు పేర్కొన్నారు. మాచవరం ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 'మాతృభాషా పరిరక్షణలో యువత పాత్ర' అనే అంశంపై ప్రసంగించారు. తెలుగు భాషను సాంకేతికంగా వినియోగించాల్సిన ఆవశ్యకత వివరించారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ కేఎల్‌సీ దేవి మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షోపన్యాసం చేస్తూ మాతృభాషా ప్రాధాన్యాన్ని ఉపన్యసించి, విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో సంస్కృత విభాగాధిపతి డాక్టర్ యు.వి.రమణమూర్తి, హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎ.భానుప్రసాద్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీలతలు తెలుగు భాషకు గల ఉద్యోగావకాశాలను వివరించారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎన్.అనితా మార్గరేట్, శ్రీకాంత్ పర్యవేక్షించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పూర్ణచందుని ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న పూర్ణచందు. చిత్రంలో భాగ్యలక్ష్మి, శ్రీలత, దేవి

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Jashuva Jayanti**

Date: **28-9-2021**

- **Fresher's day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: HOD's of all departments and respected Lecturers .
- **Chief Patron**: Principal Dr. Bhagya Lakshmi and Dr.M.Anthoni.
- **Events**: Senior students welcomed fresher's with their cultural participation in various live events like singing, dancing and poetry.

ashuva Jayanthi was celebrated on 28/9/2021 in SRR and CVR GDC(A), VJA. Our principal madam, Dr. K. Bhagya Lakshmi was the Chief guest and spoke about the greatness of Jashuva and his Poetry. She also spoke about the Jashuva's poetry influence on Telugu Literature and the society. The entire program was organized by Telugu department and some of the lecturers talk about the significance of Jashuva's poetry. Some of the students also read their own poems. Many Students were motivated to read Jashuva's poetry.




# అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా జాషువా రచనలు

## నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**భవానీపురం(విజయవాడ పశ్చిమ):** అస్పృశ్యత నిర్మూలన, అసమానతలు లేని సమాజం కోసం రచనలు చేసిన జాషువా అభ్యుదయ సాహిత్యం అజరామరమని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి కార్యక్రమం వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ కందుకూరి, గురజాడల నుంచి అనేక మంది ప్రజా రచయితలు సమాజ పునర్నిర్మాణానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. వారిలో జాషువా ప్రముఖులని చెప్పారు. ఆయన కవిత్వాన్ని సమకాలీన దృక్పథంతో అధ్యయనం చేయడమే ఆ మహాకవికి అసలైన నివాళి అని చెప్పారు. జాషువా మరణించి 50 ఏళ్లు గడిచినా ఆయన కవిత్వం సజీవంగానే ఉందన్నారు. మతం పేరుతో మౌఢ్యం రాజ్యమేలడాన్ని వ్యతిరేకించిన జాషువా మతం కన్నా మనిషి ప్రధానమని భావించారన్నారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ జాషువా రచనలు సమాజాన్ని ప్రభావితం చేశాయన్నారు. ఆయన అనేక కావ్యాలలో దళిత వేదనను వినిపించారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాలే పుల్లారావు మాట్లాడుతూ దళిత కులంలో పుట్టిన కవిగా తన అనుభవాలను కవితలుగా మలిచి వారిలో చైతన్యం తీసుకువచ్చారని చెప్పారు. సాంఘిక వివక్ష, కుల నిరంకుశత్వం లేని వ్యవస్థను కోరుకున్న జాషువా ఈ నాటికీ సామాజిక అవసరమేనన్నారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, ఏపీ ఫైబర్‌నెట్, లిడ్‌క్యాప్, మైనార్టీ ఫైనాన్స్, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ల చైర్మన్లు పి. గౌతంరెడ్డి, కాకుమాను రాజశేఖర్, షేక్ ఆసిఫ్, తోలేటి శ్రీకాంత్, శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పైలా సోమినాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధిర ప్రభాకర్, నగర అధ్యక్షుడు బూదాల శ్రీనివాస్, లేళ్లపూడి లాజర్, కామళ్ల జోజి, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ, కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్, బొబ్బిలి లీలాకుమార్, నలకుర్తి రమేష్ తదితరులు పాల్గొని జాషువాకు నివాళులర్పించారు.


జాషువా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, ఎస్సీ నాయకులు


జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండ్ల మాధవరావు తదితరులు

### విశ్వమానవ సంక్షేమమే లక్ష్యంగా రచనలు..

**విజయవాడ కల్చరల్:** మహాకవి జాషువా కవిత్వం విశ్వమానవ సంక్షేమాన్ని ప్రతిబింబిస్తుందని విశ్రాంత తెలుగు అధ్యాపకులు, భాషా పరిశోధకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. జాషువా సాంస్కృతిక కళావేదిక, ఎక్స్‌రే సాహిత్య సేవా సంస్థ, రమ్య భారతి, మల్లెతీగ తదితర 15 సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో విశ్వనరుడు గుర్రం జాషువా జయంతి కార్యక్రమం, మహాకవి సమ్మేళనం ఎంబీవీకే భవన్‌లో మంగళవారం నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక అసమానతలు పోవాలని, కుల వివక్షత లేని సమాజాన్ని చూడాలని జాషువా పరితపించేవారన్నారు. ఆయన కవిత్వం నేటి సమాజ పరిస్థితులకు దర్పణమని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత రాచపాలెం చంద్రశేఖర రెడ్డి ప్రసంగిస్తూ జాషువా సామాజిక విప్లవవాది అని అన్నారు. విద్యావేత్త చలువాది మల్లికార్జునరావు, గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

### వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టిన సమ్మేళనం..

యువ కవి అనిల్ డేని ఆధ్వర్యంలో జాషువా జయంతి సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు సమాజంలోని వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించేలా కవితా గానం చేశారు. అరసవిల్లి కృష్ణ, బండ్ల మాధవరావు, బోడి ఆంజనేయరాజు, సీహెచ్‌వీ సుబ్బయ్య, పరచూరి అజయ్ కుమార్, సరికొండ నరసింహరాజు, జాషువా కళా వేదిక ప్రతినిధులు నారాయణ, గాదె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్‌లో..

**మధురానగర్(విజయవాడ సెంట్రల్):** సమాజంలో నెలకొన్న దురాచారాలు, అసమానతలపై జాషువా తన రచనలతో అలుపెరగని పోరాటం చేశారని, ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని డాక్టర్ మద్దాల ఆంథోని అన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాషువా జయంతి కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కె. భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాషువా సేవలను కొనియాడారు. హిందీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్ఆర్ఆర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న డాక్టర్ మద్దాల ఆంథోని, కె భాగ్యలక్ష్మి తదితరులు

సాక్షి Wed, 29 September 2021
https://epaper.sakshi.com/c/63423908

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Mana telugu kavulu pusthakalu**

- **Fresher's day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Dr. K.Bhgya Lakshmi and respected Lecturers .
- **Chief Patron**: P. Subba Rao, Sri Akasavadhi Prakasarao, M Antony.
- **Events**: Relapsed a new book "Mana telugu Kavulu".

Mana Telugu kavulu pusthakalu was inaugurated by Dr.K Bhagya Lakshmi, the Principal of SRR and CVR GDC(A) VJA. Walkers Club Association president, P.Subba Rao garu felicitated Padma Sri Akasavadhi Prakasarao garu who was our chief guest, with flowers and shall. Prakasarao garu spoke about importance of telugu novels and telugu poety. We need to take forward our telugu literature to the society. Prakasarao garu launches "mana telugu kavulu" written by Dr.Maddhala Antony. On this occasion book stall was arranged and some students bought the books.


BOOK
EXHIBITION
CUM SALE

# మన తెలుగు కవులు పుస్తకావిష్కరణ




**మన తెలుగు కవులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆశావాది ప్రకాశరావు తదితరులు**

**మధురానగర్(విజయవాడ సెంట్రల్):** సాహిత్యం సమాజానికి దిక్సూచి వంటిందని, అటువంటి సాహిత్యాన్ని ప్రజలకు అందించిన ఎంతోమంది తెలుగు కవుల వివరాలతో మన తెలుగు కవులు పుస్తకాన్ని రచించడం అభినందనీయమని పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావు అన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో శనివారం డాక్టర్ మద్దాల ఆంథోని రచించిన మన తెలుగు కవులు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మన తెలుగు కవులు గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గుర్రం జాషువా, డాక్టర్ బోయి భీమన్న, నండూరి సుబ్బారావు, దాసి బసవయ్య, జాలాది రామారావు, మోదుకూరి జాన్సన్, కొలకలూరి ఇనాక్, ఆశావాది ప్రకాశరావు, కత్తి పద్మారావు వంటి ఎంతో మంది తెలుగు కవుల జీవిత విశేషాల గురించి వివరించటం అభినందనీయమని కొనియాడారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, మాచవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సుబ్బారావు, ఎస్ఆర్ఆర్ కళాశాల ఎంఏ తెలుగు విబాగాధిపతి డాక్టర్ కేఆర్జీ శేషుకుమార్ మాట్లాడారు. డాక్టర్ గువ్వ్మా సాంబశివరావు పుస్తక పరిచయం చేశారు. పుస్తక రచయిత డాక్టర్ మద్దాల ఆంథోని మాట్లాడుతూ తాను పుస్తక రచనకు ఏ విధంగా కృషి చేశారో వివరించారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావుకు ఘన సత్కారం..**

ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారం అందుకున్న ఆశావాది ప్రకాశరావును డాక్టర్ మద్దాల ఆంథోని ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక పెద్దలు, కవులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Nehru Youth Sangatan**

Date: **08-03-2022**

- **Nehru Youth Sangatan day held on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Dr. B. Sudhakar and respected Lecturers .
- **Chief Patron**: B.J Prasanna .
- **Events**: issued certificates.

Nehru youth Sangatan was held in Dhanekula engineering and technology auditorium to inspire the students to acquire the leadership qualities. District level cyberhood youth parliament started this program. They bring awareness about government schemes like (Beti Bachavo and Beti Padavo), startups, youth skills, children's welfare, minorities welfare and township , digital education, health, swatcha bhara etc. There was a lot of discussion on this topics. On this occasion, the chief guest, Sri B.J Prasanna garu addressed the gathering to improve their leader ship qualities. Dr . B Sudhakar, Lecturer in commerce, SRR and CVR GDC(A), VJA spoke on this occasion and emphasised the need to organize this kind of programs.

# యువత దేశ నిర్మాణం కోసం తమను తాము అంకితం చేసుకోవాలి : శ్రీ బి.జె. ప్రసన్న, రాష్ట్ర డైరెక్టర్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ఏపీ మరియు యానాం

**విజయవాడ,కృష్ణజ్యోతి :** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, విజయవాడ వారిచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు 08-03-2022న ఉదయం 10.00 గంటల నుండి స్థానిక ధనేకుల ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆడిటోరియంలో జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యు-వత. యూత్ స్కిల్స్, లేబర్ వెల్ఫేర్, బేటీ బచావో బేటీ పడావో, మహిళలు, పిల్లలు, వృద్ధాప్యం మరియు మైనారిటీలు, పట్టణాభివృద్ధి, నీరు మరియు పారిశుద్ధ్యం, గృహాలు మరియు సౌకర్యాలు, వ్యవసాయం వంటి ఫ్లాగ్‌షిప్ కింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల అమలు, దరఖాస్తులు మరియు ప్రయోజనాలు , ఆరోగ్యం, స్టార్టప్ ఇండియా, ముద్ర, పీఎంఈజీపీ, ఇన్‌క్రెడిబుల్ ఇండియా, డిజిటల్ ఇండియాలో విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ, రాజకీయాల్లో యువత పాత్ర, స్వచ్ఛ భారత్ ఆయుష్మాన్ భారత్‌పై జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కుమారి డి.కిరణ్మయి జిల్లా యువజన అధికారిణి, నెహ్రూ యువకేంద్రం, కృష్ణా జిల్లా, విజయవాడ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెహ్రూ యువకేంద్ర సంఘటన్, ఎపి %ఁ% యానాం రాష్ట్ర డైరెక్టర్ శ్రీ బిజె ప్రసన్న మాట్లాడారు. యువత దేశ నిర్మాణం కోసం తమను తాము అంకితం చేసుకోవాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతోపాటు రాజకీయాల్లో కూడా రాణించాలి. రాజకీయాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశ నిర్మాణానికి



యువశక్తిని ఉపయోగిస్తే దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవగలదన్నారు. యువత ప్రజా సమస్యలపై నిమగ్నమయ్యేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దేశవ్యాప్తంగా యువత కోసం నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లా యువజన అధికారి డి.కిరణ్మయి మాట్లాడుతూ యువత తమ అభిప్రాయాలను ధైర్యంగా, నిలకడగా తెలియజేయాలని, తద్వారా దేశ వ్యాప్తంగా తమ గళం వినిపించే రోజున చట్టసభల్లో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందుకోసం అందరి అభిప్రాయాలను నిష్పక్షపాతంగా వినిపించాలన్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి మాట్లాడుతూ.. యువత మానసిక వికాసాన్ని పెంపొందించడంతోపాటు వారి జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు తీసుకుంటున్న పలు కార్యక్రమాలకు ప్రతిఫలంగా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఇటువంటి కంటెంట్‌తో ఎంతో ప్రయోజనం పొందవచ్చు అని అన్నారు .డా. బి. సుధాకర్, ఎస్ ఆర్ ఆర్ సివీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కెప్టెన్, డాక్టర్ జె వీరయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, . శాంతి అసిస్టెంట్ మేనేజర్, ఎపిఎస్ఎస్ డిసి , శ్రీమతి శిరీష, అంతర్జాతీయ యోగా ప్లేయర్, శ్రీ ఎం. శ్రీధర్, హెచ్. ఓ. డి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నూజివీడు ట్రిపుల్ ఐటి రిసోర్స్ పర్సన్‌లుగా కార్యక్రమంలో ప్రసంగించారు మరియు ఈ సందర్భంగా అతిథులను శాలువాలు మరియు జ్ఞాపికలతో సత్కరించారు.జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్‌కు హాజరైన వారందరికీ సర్టిఫికేట్‌లను అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువజన, యువజన సంఘాలు హాజరయ్యారు.



# "యువత దేశ నిర్మాణం కోసం తమను తాము అంకితం చేసుకోవాలి"

## శ్రీ బి.జె. ప్రసన్న, రాష్ట్ర డైరెక్టర్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, యానాం

**అమరావతి న్యూస్: గుంటూరు** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, విజయవాడ వారిచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు 08-03-2022న ఉదయం 10.00 గంటల నుండి స్థానిక ధనేకుల ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆడిటోరియంలో జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత. యూత్ స్కిల్స్, లేబర్ వెల్ఫేర్, బేటీ బచావో బేటీ పడావో, మహిళలు, పిల్లలు, వృద్ధాప్యం మరియు మైనారిటీలు, పట్టణాభివృద్ధి, నీరు మరియు పారిశుద్ధ్యం, గృహాలు మరియు సౌకర్యాలు, వ్యవసాయం వంటి ఫ్లాగ్‌షిప్ కింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల అమలు, దరఖాస్తులు మరియు ప్రయోజనాలు , ఆరోగ్యం, స్టార్టప్ ఇండియా, ముద్ర, పీఎంఈజీపీ, ఇన్‌క్రెడిబుల్ ఇండియా, డిజిటల్ ఇండియాలో విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ, రాజకీయాల్లో యువత పాత్ర, స్వచ్ఛ భారత్ ఆయుష్మాన్ భారత్‌పై జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్‌లో సుదీర్ఘంగా చర్చించారు.కుమారి డి.కిరణ్మయి జిల్లా యువజన అధికారిణి, నెహ్రూ యువకేంద్రం, కృష్ణా జిల్లా, విజయవాడ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



నెహ్రూ యువకేంద్ర సంఘటన్, ఎపి %ఁ% యానాం రాష్ట్ర డైరెక్టర్ శ్రీ బిజె ప్రసన్న మాట్లాడారు. యువత దేశ నిర్మాణం కోసం తమను తాము అంకితం చేసుకోవాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతోపాటు రాజకీయాల్లో కూడా రాణించాలి. రాజకీయాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశ నిర్మాణానికి యువశక్తిని ఉపయోగిస్తే దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవగలదన్నారు. యువత ప్రజా సమస్యలపై నిమగ్నమయ్యేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దేశవ్యాప్తంగా యువత కోసం నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లా యువజన అధికారి డి.కిరణ్మయి మాట్లాడుతూ యువత తమ అభిప్రాయాలను ధైర్యంగా, నిలకడగా తెలియజేయాలని, తద్వారా దేశ వ్యాప్తంగా తమ గళం వినిపించే రోజున చట్టసభల్లో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందుకోసం అందరి అభిప్రాయాలను నిష్పక్షపాతంగా వినిపించాలన్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి మాట్లాడుతూ.. యువత మానసిక వికాసాన్ని పెంపొందించడంతోపాటు వారి జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు తీసుకుంటున్న పలు కార్యక్రమాలకు ప్రతిఫలంగా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఇటువంటి కంటెంట్‌తో ఎంతో ప్రయోజనం పొందవచ్చు అని అన్నారు .డా. బి. సుధాకర్, ఎస్ ఆర్ ఆర్ సివీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కెప్టెన్, డాక్టర్ జె వీరయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, . శాంతి అసిస్టెంట్ మేనేజర్, ఎపిఎస్ఎస్ డిసి , శ్రీమతి శిరీష, అంతర్జాతీయ యోగా ప్లేయర్, శ్రీ ఎం. శ్రీధర్, హెచ్. ఓ. డి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నూజివీడు ట్రిపుల్ ఐటి రిసోర్స్ పర్సన్‌లుగా కార్యక్రమంలో ప్రసంగించారు మరియు ఈ సందర్భంగా అతిథులను శాలువాలు మరియు జ్ఞాపికలతో సత్కరించారు.జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్‌కు హాజరైన వారందరికీ సర్టిఫికేట్‌లను అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువజన, యువజన సంఘాలు హాజరయ్యారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**New Year Celabrations**

Date: **01-01-2022**

- **New year celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: HOD's and respected Lecturers .
- **Chief Patron**: Principal Dr.K.Bhagya Lakshmi.
- **Events**: singing,cake cutting and calendar Released.

New year celebrations were celebrated in SRR and CVR GDC(A) VJA. All the HOD's and lecturers conveyed the best wishes to our beloved principal Dr.K . Bagya Lakshmi garu. The cake was cut by our principal and she gave a valuable message to the staff members. She advised to work with new vision and commitment and strive for the welfare of our College. The HOD's and some of the lecturers in departments convey their wishes to students.







# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE
(AUTONOMOUS)
VIJAYAWADA, KRISHAN DIST., A.P
NAAC B+GRADE(CGPA:2.60)

**Sri Sri Jayanti**

Date: **30-04-2022**

- **Sri Sri Jayanti celebrated on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Vice Principal Dr. Sailaja, Hod's and Lecturers .
- **Chief Patron**: Principal Dr. K.Bhagya Lakshmi.
- **Events**: poetry.

Srirangam Srinivasa Rao birthday popularly known as Sri Sri jayanthi was celebrated in SRR&CVR GDC(A) VJA. On this day principal Dr.K.BHAGYA LAKSHMI garu spoke about the Sri Sri history and his greatness as a poet and a lyricist. He worked for Telugu literature and films and was awarded "NANDI AWARD" and a "SAHITYA AKADEMI AWARD". Some of the Telugu faculty members spoke about his contribution in Telugu poetry.







నేనొక దుర్గం, నాదొక స్వర్గ
అనర్గలం,
అనితర సాధ్యం నా
మార్గం...!!

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Telugu Basha dhinothsavam**

Date: **29-08-2021**

**Resource person**: Dr. Sailaja ,Head of the department in Telugu and Lecturers..

**Chief Patron**:  Nadupala Sri Ramaraju.

Telugu Basha Dhinothsavam was celebrated onwhich is th e birth anniversary of Gidugu Ram Murthy. On this day Vice principal, Dr. P. Sailaja  spoke about the greatness of Gidugu Ram Murthy, who was a telugu writer and one of the earliest modern telugu linguists and social visionaries during the British rule. He championed the cause of using a comprehensible language to the common man (“VyavaharikBhasha to the scholastic language(grandhika Bhasha”). On this occasion, Dr. P. Sailaja garu felicitated  the chief guest Nadupala Sri Ramaraju garu. Some of the telugu lecturers share their valuable message on this occasion.

Invitation

**శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ), విజయవాడ**

**తెలుగు విభాగం - కవిసమ్రాట్ కళావేదిక**

**తెలుగు భాషా దినోత్సవం - ఆగస్టు 29**

ప్రపంచ ప్రసిద్ధ భాషా శాస్త్రవేత్త, సవరభాషా వ్యాకర్త, నిఘంటు నిర్మాత, బహు గ్రంథకర్త, వ్యవహార భాషోద్యమ నాయకులు, శాసన పరిశోధకులు, చరిత్ర & మానవశాస్త్ర అధ్యాపకులు, ‘రావు బహద్దర్’, ‘కళాప్రపూర్ణ’

శ్రీ **గిడుగు వేంకట రామమూర్తి** గారి **జయంతి వేడుకలు**

సందర్భంగా ‘గిడుగు రామమూర్తిగారి భాషా సేవ’ అనే అంశంపై

నిర్వహిస్తున్న అంతర్జాల అతిథి ఉపన్యాస కార్యక్రమానికి

అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థులకు, మాతృభాషాభిమానులకు అందిరికీ సాదర

# ఆహ్వానం

**వేదిక:** గూగుల్ మీట్ **తేదీ:** 28.08.2021, స్థిరవారం **సమయం:** ఉదయం గం.10.30 ని. లు

**సభాధ్యక్షులు:** డాక్టర్ **ఇల్లా రవి**గారు, ప్రధానాచార్యులు

**ముఖ్య అతిథి & వక్త:** ఆచార్య **నడుపల్లి శ్రీ రామరాజు**గారు,
విశ్రాంత అధ్యక్షులు, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం

**సభా నిర్వహణ:** డాక్టర్ **ఎం. దేవానందకుమార్** గారు, అధ్యాపకులు, తెలుగు విభాగం

**వందన సమర్పణ:** శ్రీ **ఎస్. శ్రీకాంత్** గారు, అధ్యాపకులు, తెలుగు విభాగం

**అతిథి పరిచయం:** కుమారి **ఎస్. నందిని**గారు, అతిథి అధ్యాపకులు, తెలుగు విభాగం

తెలుగు విభాగం


RUSA


RUSA
తెలుగు

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE
(AUTONOMOUS)
VIJAYAWADA, KRISHAN DIST., A.P
NAAC B+GRADE(CGPA:2.60)

**Valmiki Jayanti**

Date: **20-10-2021**

- **Valmiki Jayanti was celebrated by the Telugu Department in SRR & CVR GDC(A) VJA**.
- **Resource person**: Dr.Y.Srilatha Head of the Telugu department and Dr .K.R.G.Seshu Kumar and lecturers.
- **Chief Patron**: Dr.K.Bhagya Lakshmi.

On this occasion, the principal, Dr.k.Bhagya lakshmi spoke about the greatness of epic poem Ramayana, written by Valmiki. She shares valuable messages from Truth and life style in this epic. The Telugu HOD Dr.Y. Srilatha , staff club secretary Dr.K. R.G. Seshu Kumar spoke about valmiki's poetry books and how he served society in his life.





# వాల్మీకి జీవితం విద్యార్థులకు స్ఫూర్తి



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

మధురానగర్ ( విజయవాడ సెంట్రల్):మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వాల్మీకి జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె వాల్మీకి రచించిన రామాయణ కావ్యం విశిష్టతను అందులో చెప్పబడిన ధర్మం, జీవన విధానం, వ్యక్తిత్వ వికాస అంశాలు గురించి వివరివంచారు. సంస్కృత విభాగాధిపతి డాక్టర్ యూవీ రమణమూర్తి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీలత, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ కె.ఆర్‌జీ శేషుకుమార్ వాల్మీకి రచనలు, సేవలను వివరించారు. విద్యార్థులు వాల్మీకి జీవితంను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అనితా మార్గరెట్, పద్మనాభం, కృష్ణజ్యోతి తదితరులు పాల్గొన్నారు. కంచికచర్ల ప్రభుత్వ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ వి.నీరజ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE

(AUTONOMOUS)

VIJAYAWADA, KRISHAN DIST., A.P

NAAC B+GRADE(CGPA:2.60)

**Viswantha Jayanti**

Date: **10-09-2021**

- **Fresher's day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Telugu Department Lecturers.
- **Chief Patron**: Pavan Ram Chand Harinadh.

This event was conducted by Telugu department. The Chief guest professor Pavan Ram Chand Harinadh garu talked about the viswantha satayanarayana works in telugu poetry ,novels, dramatic play, short stories and speeches covering a wide range of subjects such as analysis of history, philosophy, religion , sociology, political science, linguistics and psychology. Some of the faculty members shared their views on the greatness and contribution of the Viswanatha Satyanarayana to the Telugu Literature.

Invitation

శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల( స్వ), విజయవాడ

**తెలుగు విభాగం – కవిసమ్రాట్ కళాపీఠం**

తెలుగులో తొలి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కార గ్రహీత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ఆస్థానకవి, శతాధిక గ్రంథకర్త, మహాకావ్య నిర్మాత, నవలాకారులు, కథా రచయిత, నాటకకర్త, విమర్శకులు, నిఘంటు నిర్మాత, ఎస్ ఆర్ ఆర్ కళాశాల తెలుగు విభాగం పూర్వ ఆచార్యులు(1938-57), కళాప్రపూర్ణ, పద్మభూషణ్,

**కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ** గారి

**126 వ జయంతి వేడుకలకు** ఆచార్యులకు, అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థులకు, సాహిత్యాభిమానులకు సాదర

**ఆహ్వానం**

# అతిథి ఉపన్యాస కార్యక్రమం

తేదీ: ది.10.09.2021 సమయం: మధ్యాహ్నం గం.3.00 ని.లు వేదిక: గూగుల్ మీట్

సభాధ్యక్షులు: డాక్టర్ ఇల్లా రవి గారు, ప్రధానాచార్యులు

ముఖ్య అతిథి & ప్రధాన వక్త: ఆచార్య పవని రామచంద్ర హరినాథ్ గారు

ఆచార్యులు, తెలుగు శాఖ
ప్రాంతీయ విద్యా శిక్షణా సంస్థ
జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి
మైసూరు, కర్ణాటక.

అంశం: ‘విశ్వనాథ భావుకత’

- తెలుగు విభాగం


వెంకటరెడ్డి ప్రభుత్వ కళాశాల, విజయవాడ
తెలుగు



# SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE
(AUTONOMOUS)
VIJAYAWADA, KRISHAN DIST., A.P
NAAC B+GRADE(CGPA:2.60)

## World Tourism Day

Date: **27-9-2021**

- **Fresher's day celebrations on SRR & CVR college (A), Vijayawada**
- **Resource person**: Dr. K..Bhagya Lakshmi and respected Lecturers .
- **Chief Patron**: The honorable Andhra Pradesh MLA Malladhi Vishnu.
- **Events**: Scientific Exhibition.

This was organized by history, tourism and united institute of hotel management. On this occasion, the honorable Andhra Pradesh MLA Malladhi Vishnu garu acted a Chief guest spoke about opportunities in the field of tourism. He exhorted the students to grab the opportunities in this field as government proposed to make Vijayawada city as tourism hub. The Principal Dr. K. Bagya Lakshmi , spoke about the job opportunities in the field of tourism and explained the some of the courses pertaining to Tourism.

# టూరిజం కోర్సులో ఉపాధి అవకాశాలు అధికం

**మాచవరం, న్యూస్‌టుడే :** టూరిజమ్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని, టూరిజమ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల హిస్టరీ, టూరిజమ్ విభాగం, యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ టూరిజమ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. విజయవాడ నగరాన్ని టూరిజమ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు పని చేస్తున్నామన్నారు. కృష్ణానది, కనకదుర్గ అమ్మవారి దేవాలయం, కొండపల్లి ఖిల్లా, మంగళగిరి టూరిజమ్ ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్య రెహ్మాన్, రోటరీ మిడ్‌టౌన్ అధ్యక్షుడు యడ్ల పార్థసారథి, ఏషియన్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల డైరెక్టర్ యలమంచలి రాజేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. దేశ, విదేశాల్లో మంచి ఆదరణ ఉందన్నారు. యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి పర్యటక రంగంలోని అవకాశాలు వివరించారు. 29 రాష్ట్రాల్లోని సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసేలా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించారు.